క్లుప్తంగా

నేడు రాపూరులో నేదురుమల్లి రోడ్ షో

రాపూరు : వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకుడు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి సోమవారం రాపూరు మండలంలో ప్రచారం, రోడ్ షో నిర్వహించనున్నట్టు పార్టీ మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి తెలిపారు. వారు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సిద్ధవరం, 4 గంటలకు చెర్లోపల్లి, 5 గంటలకు జోరేపల్లి, 5.30 గంటలకు బొజ్జనపల్లి, 6.30 తూమాయి, 7.30కు గిలకపాడు గ్రామాల్లో రోడ్ షో నిర్వహిస్తారని పేర్కొన్నారు.

దివ్యాంగులకు ఫలసరుకుల పంపిణీ



దివ్యాంగులకు సరుకులు అందజేస్తున్న డాక్టర్ రోహిణి

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని త్యాగరాజావీధిలో ఉన్న కల్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో ఆదివారం రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంధ్ర మహిళా మండలి సహకారంతో దివ్యాంగులకు నెలకు సరిపడా ఫల సరుకులు అందజేశారు. వాటిని విరజా రెడ్డి అందజేశారు. ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి, శశిరేఖ, లక్ష్మి, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, శ్రీనివాసాచారి, పల్లం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకుందాం



మాట్లాడుతున్న సర్వజ్ఞకుమార యాచేంద్ర

వెంకటగిరి రూరల్ : ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకుందామని వెంకటగిరి రాజా కుటుంబ సభ్యులు, ఎస్వీబీసీ చైర్మన్ వీబీ సాయికృష్ణయాచేంద్ర, సర్వజ్ఞకుమారయాచేంద్ర కోరారు. వారు ఆదివారం వెంకటగిరి రూరల్ మండలంలోని కె ఉప్పరపల్లి, కళవలపూడి, చిన్నన్నపేట, చిన్నపరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. నేదురుమల్లి కుటుంబంతోనే వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రస్తుతం నేదురుమల్లి వారసుడిగా ఎన్నికల బరిలో ఉన్న రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకోవాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, నాయకులు ఏం వెంకటేశ్వర్లు, సంపూర్ణ, కావేరి పాకం రమేష్ పాల్గొన్నారు.

ఈవీఎంలో ఓటు వినియోగంపై అవగాహన

సూళ్లూరుపేట రూరల్ : ఈవీఎంలో మొదటి స్థానంలో ఉన్న ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సూళ్లూరుపేట మండలంలోని గోపాల్‌రెడ్డి పాళెం పంచాయతీలో ఈవీఎంలపై గ్రామీణులకు ఆదివారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, ఎంపీ అభ్యర్థి గురుమూర్తికి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని సూచించారు. ఈవీఎంలో ఫ్యాన్ గుర్తు ఎక్కడ ఉంటుందో అవగాహన కల్పించారు. అనంతరం ఇంటింటికీ వైఎస్సార్ సీపీ స్టిక్కర్లు అంటించారు.

మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి

- వచ్చే ఐదేళ్లలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

దక్కిలి: ఎన్నికల్లో విజయఢంకా మోగించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం దక్కిలి, వెలికల్లు, కమ్మపల్లి, వెంబులూరు, అంబేడ్కర్ నగర్, వెంకటేశ్వరపురం, దేవునివెల్లంపల్లి, మిట్టవడ్డిపల్లి, కుప్పాయిపాళెం, మోపూరు వెల్లంపల్లి గ్రామాల్లో ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. ఆయనకు వెలికల్లులో స్థానికులు క్రేన్ సాయంతో భారీ పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని చెప్పారు. ఆయనను బీజేపీ నాయకులు సైతం నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ప్రధాని, ఇతర కేంద్ర బీజేపీ నాయకుల ఫొటోలు కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.

ఒక్క ఉద్యోగమూ ఇవ్వలేదు

2014 ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తామని తన కొడుకు లోకేష్‌కు మాత్రమే మంత్రి పదవి ఇచ్చాడని దుయ్యబట్టారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశాడన్నారు. రైతులు, డ్వాక్రా సంఘాల రుణాలు మాఫీ చేస్తానని చేయలేదన్నారు. ఇప్పుడు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు.



దక్కిలి రోడ్‌షోలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సంక్షేమానికి చిరునామా జగన్

సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమానికి చిరునామాగా నిలిచారని తెలిపారు. ఆయన అమలుచేసిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఐదు పోర్టులు, నాలుగు షిప్‌యార్డులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికే ఐదు కళాశాలల్లో బోధన ప్రారంభమైందని, మిగిలినవి నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వెంకటగిరి నియోజకవర్గంలో తన తల్లిదండ్రులు మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, మాజీ మంత్రి రాజ్యలక్ష్మి చేసిన విధంగానే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు కలిమిలి రామ్‌ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ జి.రాజశేఖర్, దక్కిలి సర్పంచ్, ఎంపీటీసీ వేమక్క, వెంకటరమణమ్మ, ఎం.మునిరామ్‌రెడ్డి, డి.రవీంద్రారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, జి.శ్రీనివాసులురెడ్డి, కె.వేణు, పి.రమణ య్య, దక్కిలి యూత్ కె.మధురెడ్డి, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, నాగభూషణరెడ్డి, వేణునాయుడు, పోలయ్య, రవి, రామారావు, బాలకృష్ణ, శ్రీనివాసులు, ఎం.మురళీ, ఎం.వెంకటయ్య, ప్రకాష్‌నాయుడు, శ్రీనివాసులు, చలపతి, రమేష్, జనార్ధన్ పాల్గొన్నారు.



దక్కిలి: వెలికల్లులో క్రేన్ సాయంతో భారీ గజమాలతో రామ్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న వెలికల్లు ప్రజలు

ప్రతి గడపకూ వెళ్లాలి



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం) : ఈ వారం రోజులు కీలకమని, ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలు, మేనిఫెస్టోలోని అంశాలను వివరించాలని వైఎస్సార్ సీపీ తిరుపతి అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం ఎన్‌జేఆర్ భవనంలో రాపూరు, బాలాయపల్లి మండలాల వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తా, నాయకుడూ సైనికుల్లా పనిచేయాలన్నారు. పేదలకు మంచి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ కన్వీనర్లు, సభ్యులు ప్రతి ఇంటికీ వెళ్లి వారు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు. తన తల్లిదండ్రులు మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, రాజ్యలక్ష్మి వెంకటగిరి నియోజకవర్గంలో అనేక శాశ్వత అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. తాను వారి రాజకీయ వారసుడిగా అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా పరుగులు పెట్టిస్తానని పేర్కొన్నారు. ఈ నెల 13న జరగనున్న పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. రాపూరు నేత పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నారాయణరెడ్డి, బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దేవికాచౌదరి, జిల్లా కార్యదర్శి రామతులసి, వైస్ ఎంపీపీ వాన పార్వతి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సైనికుల్లా పనిచేయండి

వెంకటగిరి రూరల్ : నియోజకవర్గంలోని యువత జగనన్న గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం యువతతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందన్నారు. మొదటి సారి ఓటు హక్కు పొందిన యువత ఆలోచించి ప్రజల కోసం తపిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. నాయకులు అల్లంసాయి, గిరీష్, మురళీ, శ్రీనివాసరాజు, రాకేష్, జయచంద్ర పాల్గొన్నారు.



యువతతో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి

నేడు బీసీ సంఘం సమావేశం

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణంలోని నేదురుమల్లి నివాసం వద్ద ఉన్న ఎన్‌జేఆర్ భవనంలో సోమవారం బీసీ సంఘం సమావేశం నిర్వహించనున్నట్లు నేదురుమల్లి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఇందులో తిరుపతి పార్లమెంట్ పరిధిలోని బీసీ నేతలు, రాష్ట్ర మంత్రులు హాజరవుతారని పేర్కొన్నారు. బీసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

- ఓటు వేసిన 1,196 మంది ఉద్యోగులు

గూడూరు రూరల్ : సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఆదివారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గూడూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని గూడూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఇక్కడ ఏడు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. మొత్తం 2695 మంది ఓటర్లు ఉన్నారు. తొలిరోజు ఆదివారం 1,196 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. అధికారులు ఉద్యోగుల వివరాలను పరిశీలించిన తర్వాత లోనికి అనుమతించారు. ఫెసిలిటేషన్ కేంద్రాన్ని డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఆది, సోమవారాల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం చర్య లు తీసుకుందన్నారు. ఉద్యోగులు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని, కేంద్ర బలగాలు కూడా బందోబస్తులో ఉన్నట్టు తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



ఓటు వేసినట్టు సిరా గుర్తు చూపుతున్న ఉద్యోగులు

కండలేరులో 7.110 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 7.110 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 220 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 110 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంక్షేమ ప్రదాత సీఎం జగనన్న

కోట : రాష్ట్రంలో సంక్షేమ పాలన రావాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన ఆదివారం ఊనుగుంటపాళెంలో మేము సిద్ధం, మా ఊరు సిద్ధం, మా బూత్ సిద్ధం కార్యక్రమం చేపట్టారు. అనంతరం చిట్టేడు నుంచి ఊనుగుంటపాళెం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థిక భరోసా కల్పించారని తెలిపారు. చంద్రబాబునాయుడికి ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయన్నారు. పార్టీ పరిశీలకుడు ఎమ్మార్సీరెడ్డి మాట్లాడుతూ జగనన్న మాట చెప్తే చేస్తాడని, మాట తప్పని నైజం ఉన్న నాయకుడని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. పార్టీ సీఈసీ సభ్యుడు, వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకుడు కొడవలూరు ధనుంజయరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ అంజమ్మ, మండల కన్వీనర్ సంపత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ కోటయ్య, ఎంపీటీసీ మొబీన్, కోటారెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, చేవూరు నాగేశ్వరరావు, నాగూర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మేమంతా సిద్ధం అంటున్న నాయకులు

ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా

వాకాడు : ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ అజెండా అని ఆ పార్టీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం స్థానిక నేతలు, కార్యకర్తలతో కలిసి వాకాడు ముస్లిం కాలనీలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమాన్ని గడప గడపలోకి తీసుకొచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలవాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలన్నారు. పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, నేదురుమల్లి గౌరవ్‌రెడ్డి, పి.కోటిరెడ్డి, జి.సుధాకర్ రెడ్డి, డి.భార్గవ్‌రామ, వెంకటరత్నమ్మ, వై.భాస్కర్ రెడ్డి, వై.శివారెడ్డి, ఎన్.పెంచలరెడ్డి, కె.వెంకటరామిరెడ్డి, ఎస్‌కే రియాజ్, కె.రామలింగారెడ్డి, వి.రవి కుమార్, ఎస్‌కే నజీర్ పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రజా సంక్షేమం

గూడూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి తెలిపారు. ఆయన ఆదివారం గూడూరు పట్టణంలోని 20వ వార్డు సొసైటీ ప్రాంతంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఐదేళ్లలో సీఎం జగనన్న చేసిన అభివృద్ధి, మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ చంద్రబాబునాయుడి పరిపాలన, సీఎం జగనన్న పరిపాలనను బేరీజు వేసుకోవాలన్నారు. మీకు ఎవరి హయాంలో మంచి జరిగిందో గమనించి ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు. జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చేవూరు విజయమోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి నాసిన నాగులు, మాజీ కౌన్సిలర్లు గిరిబాబు, చల్లా శ్యామ్‌కుమార్, తాళ్లూరు శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు, మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం మొహిద్దీన్, మండ్ల సురేష్‌బాబు, ఆల్తాఫ్, గోపీయాదవ్, సుప్రియ, పూర్ణచంద్ర, అశోక్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు కాంద్ర నారాయణరెడ్డి, పుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



గూడూరులో ప్రచారం చేస్తున్న మేరిగ రేవంత్ చక్రవర్తి

జగన్ హయాంలోనే చేనేతలకు మేలు

గూడూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే చేనేతలకు మేలు జరిగిందని జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చేవూరు విజయమోహన్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం గూడూరు మున్సిపాలిటీలోని చెన్నూరు సీతవీధి, కోట వీధి, బీసీ కాలనీలో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నాయకులు కటికాల శేషగిరి, ముమ్మడి రాజేష్ యాదవ్, జేసీఎస్ తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ యల్లంటి సనత్‌కుమార్, ముప్పాళ్ల చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వైఎస్సార్‌సీపీ నాయకులు గూడూరులోని 15, 16, 17 వార్డుల్లో ప్రచారం చేశారు.



వాకాడు: ప్రచారం చేస్తున్న నేతలు



చెన్నూరులో ప్రచారం చేస్తున్న విజయమోహన్‌రెడ్డి

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా



రామారెడ్డిపాళెంలో ఓటర్లతో మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

- మేరిగ మురళీధర్
- గ్రామాల్లో విస్తృత ప్రచారం

చిల్లకూరు : తనకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన ఆదివారం వల్లిపేడు, వడ్డికండ్రిగ, పల్లమాల, అన్నంబాక, ఉడతావారిపాళెం, రామారెడ్డిపాళెం, అంకులపాటూరు, కోరావారిపాళెం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగించాలరని తెలిపారు. వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేశారని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించినట్టు గుర్తు చేశారు. తద్వారా అనేక కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యాయని చెప్పారు. ఈ పథకాలు అలాగే కొనసాగాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని సూచించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవకుడిలా పనిచేస్తానన్నారు. పార్టీ మండల కన్వీనర్ యద్దల మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు వేమారెడ్డి కుమారస్వామిరెడ్డి, పోలుబోయిన చెంగయ్య, ఎంపీటీసీలు ఎల్లసిరి జానకిరామ్, సన్నారెడ్డి చంద్రశేఖరరెడ్డి, మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, మారంరెడ్డి అమరనాథ్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, సర్పంచ్ పులి విజయమ్మ పాల్గొన్నారు.



మేరిగ మురళీధర్‌ను వల్లిపేడులో గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్



ఓటు హక్కును వినియోగించుకున్న ప్రభుత్వ ఉద్యోగులు



విశ్వోదయ డీగ్రీ కళాశాల పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు

వెంకటగిరి (సైదాపురం) : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆదివారం వెంకటగిరిలోని విశ్వోదయ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. వెంకటగిరి నియోజకవర్గంలో 1,792 మంది ఓటర్లు ఉండగా 1,240 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 62 శాతం ఓటింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపారు. పోలింగ్ ప్రక్రియను వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, మస్తాన్ యాదవ్, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి



మాట్లాడుతున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరి రూరల్ /బాలాయపల్లి(సైదాపురం) : ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని మాజీమంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. ఆమె ఆదివారం వెంకటగిరిలోని 5, 19, 20 వార్డుల్లో ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పోటీ చేస్తున్నాడని, ఆదరించి గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె పట్టణంలోని మదర్ అకాడమీ కరస్పాండెంట్ తోట రమేష్‌బాబు, చెన్నూరు కళ్యాణ్ కుమార్, పోలిరెడ్డి, పూర్ణ జిరాక్స్ నిర్వాహకులు చంద్రారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు గోపాల్ కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల మృతి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ అరవ నరసింహులు, ఆర్ ఎంపీ సందానిబాషా, షేక్ మౌలా సాహెబ్ కుటుంబాలను పరామర్శించారు.

బాలాయపల్లి మండలంలో..

నేదురుమల్లి రాజ్యలక్ష్మి బాలాయపల్లి మండలం అక్కసముద్రం, పల్లిపాడు, వెంకటరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, మహిళా విభాగం అధికార ప్రతినిధి దేవికా చౌదరి, బద్వేలు రవింద్రారెడ్డి, గోపాల్ యాదవ్, నరేంద్రయాదవ్, రమ్మూర్తి యాదవ్, హసన్, వెంకటేశ్వర్లు, గున్నంరెడ్డి భాస్కర్‌రెడ్డి, గొట్టికాడు సర్పంచ్ సుప్రజ, వెందోటి హరికృష్ణారెడ్డి, శోభన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కుల్లూరులో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



గొట్టికాడులో నాయకుల ప్రచారం

కలువాయిలో..

కలువాయి: స్థానిక జెడ్పీటీసీ అనీల్‌కుమార్ రెడ్డి ఆదివారం కుల్లూరులో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ తిరుపతి ఎంపీ, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కస్తూరెడ్డి, ఎంపీటీసీ రాజమ్మ, ఎం.రోశిరెడ్డి, కొండ్రా పెంచలరెడ్డి పాల్గొన్నారు.

నేదురుమల్లికే వెంకటగిరి పీఠం!

- మృదుస్వభావి, కలుపుగోలుతనం
- మచ్చలేని నాయకుడిగా పేరు
- తల్లిదండ్రులు చేసిన అభివృద్ధి పనులే శ్రీరామ రక్ష

వెంకటగిరి(సైదాపురం) : సార్వత్రిక ఎన్నికల్లో వెంకటగిరిలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి విజయం సాధిస్తారని స్థానికులు చెబుతున్నారు. ఆయనకు మృదుస్వభావిగా పేరుంది. మచ్చలేని నాయకుడిగా ఉండడంతోపాటు అందరినీ కలుపుకుని పోయే తత్వం ఆయనదని పేర్కొంటున్నారు. వీటికి తోడు మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, మాజీ మంత్రి రాజ్యలక్ష్మి వెంకటగిరిలో చేసిన అభివృద్ధి పనులు ఆయనకు శ్రీరామ రక్షగా ఉంటాయని అంటున్నారు.

నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సుమారు 16 నెలలుగా ప్రజల్లోనే ఉంటున్నారు. వారితో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను కలుస్తూ పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూశారు. నేతన్న నేస్తం 5వ విడత నిధులను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంకటగిరిలో ఏర్పాటుచేసిన సమావేశంలో విడుదల చేసేలా చూశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జీజీ ఎంపీ నిధులు ఒక్కో సచివాలయానికి రూ.50 లక్షలు కేటాయించేలా చొరవ తీసుకున్నారు. ఎంతో ఘనంగా జరిగే పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించేలా సీఎంను ఒప్పించారు. రాష్ట్ర పండుగ హోదాలో మొదటిసారి పోలేరమ్మ జాతరను వైభవంగా నిర్వహించి స్థానికులు మనసును దోచుకున్నారు. దీనికి తోడు ఆయన తల్లిదండ్రులు మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి అనుచరులు, వైఎస్సార్ సీపీ నేతలను కలుపుకుని పార్టీని తిరుగులేని శక్తిగా రూపొందించారు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలో అన్ని సామాజికవర్గాల నాయకులు, వ్యాపారులు, వైద్యులు, లాయర్లు, యూనియన్ నాయకులు, విశ్రాంత అధ్యాపకులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. వెంకటగిరి మున్సిపాలిటీలో 1008 మందికి సొంత ఇంటి కలను నెరవేర్చారు. తద్వారా ఆయన గెలుపు తథ్యమని స్థానికులు అంటున్నారు.

క్లుప్తంగా

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన మరో లారీ
–డ్రైవర్ మృతి


సురేష్ (ఫైల్)

పాకాల : ఆగి ఉన్న లారీని వెనుక వైపు నుంచి మరో లారీ ఢీకొనడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని శంఖంపల్లి సమీపంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసుల కథనం.. పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై సూళ్లూరుపేట నుంచి చెప్పుల లోడుతో మైసూర్‌కి వెళుతున్న లారీ శంఖంపల్లి వద్ద ఆగి ఉన్న మరో లారీని ఢీకొంది. ఈ ఘటనలో వెనుక నుంచి గుద్దిన లారీ డ్రైవర్ వీ.సురేష్(49) తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని 108లో తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించగా.. మార్గ మధ్యంలోనే మృతిచెందాడు. మృతుడు తమిళనాడు రాష్ట్రం, వేలూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పరిశీలన

తిరుపతి సిటీ: ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్‌లో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ఉజ్వల్‌కుమార్ ఘోష్ సమక్షంలో జరుగుతున్న అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎం కమిషనింగ్‌ను ఆదివారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలోని 274 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంల బ్యాలెట్ యూనిట్‌కి ఎన్నికల బ్యాలెట్ పేపర్ సెట్ చేసేందుకు 40 టేబుళ్లను ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో భెల్ ఇంజినీర్లు, సిబ్బంది కలిసి కమిషనింగ్ ప్రక్రియ కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా

చిట్టమూరు(చిల్లకూరు) : చిట్టమూరు మండలంలోని కొత్తగుంట వద్ద ఆదివారం అతివేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి బోల్తాపడింది. ఎవరికీ గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. తిరుపతికి చెందిన యువకులు ఆదివారం వాకాడు మండలం తూపిలిపాళెం బీచ్‌కు కారులో వచ్చారు. తిరిగి తిరుపతి వెళుతూ చిట్టమూరు మండలం కొత్తగుంట వద్ద కారు అదుపుతప్పి బోల్తాపడింది.

అధికార మదం..
ఆ ఐదేళ్లూ కురుగొండ్లకు వరం!

అధికార మదంతో పేట్రేగిపోయాడు. ప్రజాప్రయోజనాలకు ఖర్చుచేయాల్సిన నిధులన్నీ తన అనుచరులకు అడ్డంగా దోచిపెట్టాడు. ఇది చాలదన్నట్టు చేనేతల కోసం కేటాయించిన స్థలాన్ని లాగేసుకున్నాడు. అంతే ఆ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని ప్రారంభించి అధికారులకు సవాల్ విసిరాడు. అంతటితో ఆగక భవనాన్ని మరింత విస్తరించి రోడ్డుకు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్నీ మింగేశాడు. ఆయన అక్రమదందాకు ఎవరడ్డుతగిలినా ఇక అంతే.. అధికార మదంతో కన్నూమిన్ను కానరాకుండా రెచ్చిపోయిన అప్పటి వెంకటగిరి ఎమ్మెల్యే, ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల అవినీతి, అక్రమాలపై స్పెషల్ ఫోకస్..

- 2014 నుంచి 2019 వరకు విచ్చలవిడిగా దోపిడీ
- చేనేతల స్థలం కబ్జా
- ఆ స్థలంలో భార్య పేరిట అక్రమ నిర్మాణం
- ఇరిగేషన్‌శాఖలో భారీగా అక్రమాలు
- ఇలాంటి నేతకు మళ్లీ టిక్కెట్ ఇవ్వడంపై స్థానికుల విస్మయం


మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ భార్య పేరుతో అనుమతులు లేకుండా నిర్మించిన భవనం(ఇన్‌సెట్) కురుగొండ్ల

సాక్షి, టాస్క్‌ఫోర్స్: వెంకటగిరిలో 2014 నుంచి 2019 వరకు అప్పటి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దోపిడీ పర్వానికి తెరలేపారు. ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా చేయడం ప్రారంభించారు. ఆయన ఆదేశాల మేరకే పచ్చా చొక్కా నేతలు కూడా చెలరేగిపోయారు. ప్రజాసేవ చేయాలనే ఆలోచకు నీళ్లొదిలేసి.. పదవీకాంక్ష, డబ్బు సంపాదించాలనే వాంఛతోనే రాజకీయాలు చేశారు. అధికారం మనదే.. ఏమైనా చేసేస్తాం.. ఎంతైనా మింగేస్తాం.. అన్నట్టు వారి ఆగడాలు సాగినట్టు వెంకటగిరి ప్రజలు చెబుతున్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌తో చేనేతల స్థలం కైవశం

రామకృష్ణ అక్రమరవాణా వ్యవహారంలోనే కాకుండా పేదలకు చెందిన స్థలాన్ని కూడా వదల్లేదు. వెంకటగిరి పట్టణంలోని ఉపాధ్యానగర్ సమీపంలో 14,544 చదరపు అడుగులు చేనేత సొసైటీకి కేటాయించిన స్థలాన్ని ఆయన తన భార్య సింధు పేరుతో అప్పటి సొసైటీ అధ్యక్షుడు నీలా సుబ్బరాయులు చేత చట్టవిరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ వ్యవహారంపై వెంకటగిరి పట్టణానికి చెందిన చోప్పా వెంకటేశ్వర్లు అనే చేనేత కార్మికుడు లోకాయుక్తను ఆశ్రయించారు. దీంతో ఆ స్థలంలో అక్రమ నిర్మాణాలను నిలుపదల చేయాలని ఆదేశించింది. అయితే ఆ ఆదేశాలను అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఆ ప్రాంతంలో ఎంచక్కా రాజప్రసాదం వెలిసింది. ఎమ్మెల్యే కే.రామకృష్ణ కైవసం చేసుకున్న స్థలం చిన్నపిల్లల పార్కుకు కేటాయించినట్టు చేనేత కార్మికులు చెబుతున్నారు. అంతేగాక రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తన ఇంటిని మరింత విస్తరించారు. రోడ్డుకు కేటాయించిన స్థలాన్ని సైతం ఆక్రమించేశారు. అంతేగాక ఆ స్థలాన్ని మార్కెట్ విలువ మేరకు తనకు కేటాయించాలని ప్రభుత్వానికి తరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే ఆక్రమణలో ఉన్న స్థలాన్ని మార్కెట్ విలువ మేరకు ఆయన సతీమణి సింధుకు అప్పగించేందుకు తమకేమీ అభ్యంతరం లేదని అప్పటి మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించడం అప్పట్లో పెద్ద దుమారం రేపింది.

నిబంధనలకు నీళ్లొదిలి.. అవినీతిని మరింత విస్తరించి

అప్పట్లో దోచుకుని దాచుకోవాలనే ఫార్ములాను అధికారంలోకి వచ్చిన రెండో ఏట నుంచే తెలుగు తమ్ముళ్లు తెరపైకి తెచ్చారు. ఇందులో భాగంగా రైతుల స్థితిగతులు మెరుగుపరిచేందుకు ఇరిగేషన్ శాఖకు మంజూరైన రూ.100 కోట్లు కొరుగుండ్ల అనుచరులు అప్పనంగా భోంచేశారు. ఈ నిధులతో నామమాత్రంగా చెక్‌డ్యామ్‌లు, తూములు, సప్లైయ్ చానళ్లు తదితర వాటిని నిర్మించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈ పనులు చేపట్టారు. అవసరం లేని చోట చెక్‌డ్యామ్‌లు నిర్మించడంతో ఎవరికీ ప్రయోజనం లేకపోయింది. నాసిరక నిర్మాణాలతో కేవలం కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికే ఈ నిధులు సరిపోయాయని అప్పట్లో పెద్ద చర్చ సాగింది. ఇదంతా అప్పటి ఎమ్మెల్యే కొరుగుండ్ల కనుసన్నల్లోనే సాగడం గమనార్హం.

నీరు-చెట్టు..కార్యకర్తలకు దోచిపెట్టు

నీరు–చెట్టు పథకం పనుల్లో ఎక్కువ ప్రాధన్యత అప్పటి ఎమ్మెల్యే సొంతూరు అయిన పాతనాలపాడు, ఎంపీపీ స్వగ్రామం మాటుమడుగు, జెడ్పీటీసీ స్వగ్రామం దేవునివెల్లంపల్లి, ఎమ్మెల్యే అనుచరులుగా ఉన్న డక్కిలి, దేవులపల్లికి ఎక్కువ నిధులు వెచ్చించారు. ఆయా గ్రామాల్లో కోట్ల రూపాయల పనులు చేపట్టారు. కానీ ఇవేవీ ప్రజలకు ఉపయోగపడలేదు. కేవలం తమ బినామీలు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే ఈ నిధులన్నీ ఖర్చుచేశారని అప్పట్లో ప్రజలు విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రస్తుతం ఇలాంటి వ్యక్తిని చంద్రబాబునాయుడు వెంకటగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

రేపు, ఎల్లుండి కూడా పోస్టల్ బ్యాలెట్

తిరుపతి తుడా: పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు మరో రెండు రోజులు పొడిగించినట్లు తిరుపతి నియోజకవర్గం ఎన్నికల అధికారి అదితి సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండి జిల్లాలో ఓటు హక్కు కలిగి మే 1వ తేదీ నాటికి ఫారం–12 దరఖాస్తు చేసుకోలేకపోయిన వారికి నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్‌లో 7, 8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అవకాశం కల్పించారని ఆమె తెలిపారు. తిరుపతి నియోజకవర్గానికి సంబంధించి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల నందు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకుని, కొన్ని కారణాలతో తిరస్కరించబడిన వారు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తగిన ధ్రువ పత్రాలతో ఈ ఓటింగ్ సౌకర్యం వినియోగించుకోవాలని సూచించారు.

నిన్నెవరూ నమ్మరు బాబూ


దక్కిలి: మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

దక్కిలి: ఎన్డీయేలో టీడీపీ నాయకుడు చంద్రబాబు మాటలను ప్రధాని నరేంద్రమోదీ, మరి కొంత మంది బీజేపీ నాయకులు నమ్మే పరిస్థితుల్లో లేరని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని డక్కిలి, వెలికల్లు, కమ్మపల్లి, వెంబులూరు, అంబేడ్కర్ నగర్, వెంకటేశ్వరపురం, దేవునివెల్లంపల్లి, మిట్టవడ్డిపల్లి, కుప్పాయిపాళెం, మోపూరువెల్లంపల్లి గ్రామల్లో ఆదివారం ఆయన మండుటెండను సైతం లెక్కచేయక విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో వీరంతా ఎక్కడ ఉన్నారని నిలదీశారు. అదే సమయంలో ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలను డీబీటీ ద్వారా అందించిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది, మరో శ్రీలంక అయిపోయిందంటూ ఊదరగొట్టిన పచ్చపత్రికలు ఇప్పుడు చంద్రబాబు అలవిగాని హామీలు గుప్పిస్తే భలో బాగుందంటూ గొప్పగొప్ప కథనాలు రాయడం విడ్డూరంగా ఉందన్నారు. నేరుగా ఇంటికే వెళ్లి అవ్వాతాతలకు పింఛన్లు ఇస్తుంటే దాన్ని ఓర్వలేక వలంటీర్ వ్యవస్థపై కక్షగట్టి వారిని తొలగించారని ధ్వజమెత్తారు. ఇప్పుడు అవ్వాతాతలు ఎండావానకు అవస్థలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో నెల రోజుల్లో జగనన్న ప్రభుత్వం వస్తుందని, అవ్వాతాతలకు ఇంటి వద్దకే మళ్లీ పింఛన్ అందించే రోజులు వస్తాయని భరోసా ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ జీ.రాజశేఖర్, నాయకులు ఎం.మునిరామ్‌రెడ్డి, కే.మధురెడ్డి, ఎం.నారాయణరెడ్డి, డీ.రవీంద్రారెడ్డి, పీ. దశరథరామిరెడ్డి, బీ.కృష్ణ, ఏ.మల్లికార్జునరెడ్డి, వేణునాయుడు, చిరంజీవి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు


తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట డీఆర్డీఏ చైర్మన్

తిరుమల: తిరుమల శ్రీవారిని ఆదివారం డీఆర్డీఏ చైర్మన్ వెంకట్‌కామత్, ఏపీ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

వైఎస్సార్‌సీపీ జోష్


వెంకటగిరి: నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన యువత

తిరుపతి రూరల్: వైఎస్సార్‌సీపీ జోష్‌మీదుంది. ప్రచార పర్వాన్ని మరింత ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా తిరుపతి రూరల్ మండలం, కుంట్రపాకం పంచాయతీలో టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు పెరిగాయి. మాజీ సర్పంచ్ బుజ్జిరెడ్డి, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీ, జనసేన నుంచి పెద్ద ఎత్తున యువత వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మునిచంద్ర, వెంకటముని, కుమార్, అనిల్, పవన్, మణి, బాబు, శ్రావణ్‌కుమార్, ఆనంద్‌బాబు, అభినయ్, విష్ణు, మధు, సునీల్, రవికుమార్, చిరంజీవి, యుగంధర్, పూర్ణ, వెంకీ, కిరణ్, వికాస్, సూర్యబాబు, శ్రీకాంత్, యశ్వంత్, విక్రమ్, దినేష్, చైతన్య, కృష్ణయ్యతో పాటు 40 మంది ఉన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుజ్జిరెడ్డి, పంచాయతీ పార్టీ అధ్యక్షులు అవినాష్‌రెడ్డి, సేవదళ్ అధ్యక్షులు భరత్, అన్వర్‌బాషా పాల్గొన్నారు.

వెంకటగిరిలో భారీగా చేరికలు

సైదాపురం: వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. తిప్పిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పుల్లయ్య, తుమ్మలతలపూరు ఉపసర్పంచ్ బత్తలయరవి, వారి అనుచరులు ప్రతాప్, ఏ.వెంకటేశ్వర్లు, డీ.వెంకటయ్య, బీ.కోటేశ్వరరావు, బీ.శివశంకర్, ఎస్.చిరంజీవి, సాంబయ్య, లక్ష్మణ్‌సింగ్, టీ.నరసింహులు, బీ.వెంకటరమణయ్య, గుణ, తిప్పిరెడ్డిపల్లికి చెందిన వెంకటేశ్వర్లు, హరికృష్ణ, నరసయ్య, మణి వైఎస్సార్‌సీపీలో చేరారు.


వెంకటగిరి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వారికి వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 20 కుటుంబాలు చేరిక

వెంకటగిరిరూరల్: పట్టణంలోని 6వ వార్డు కౌన్సిలర్, చేనేత విభాగం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాడా జానకీరామయ్య సారథ్యంలో 20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఆదివారం వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ మేరకు వారికి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కలవలపూడి శేఖర్, బాబు, జాకీర్, మహేష్, మధు, పవన్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.


తిరుపతి రూరల్ : కుంట్రపాకంలో చేరిన యువతతో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం


వెంకటేశ్వర్లు (ఫైల్)

ఏర్పేడు: మండలంలోని జింకలమిట్టలో మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమయ్యాడు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీరామశ్రీనివాసులు ఆదివారం తెలిపారు. సీఐ అందించిన వివరాలు.. మండలంలోని మునిరత్నం నాయుడు కుమారుడు వెంకటేష్ అలియాస్ వెంకటేశ్వర్లు(37)కు మతిస్థిమితం లేదు. ఈ క్రమంలో 2024 ఫిబ్రవరి 18న ఇంటి నుంచి వెళ్లాడు. ఇప్పటి వరకు కనబడకపోవడంతో తండ్రి మునిరత్నం నాయుడు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి వెంకటేశ్వర్లు వెళ్లేటప్పుడు ఎర్రటి టీషర్ట్, నల్లటి ప్యాంటు ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9440900729 ఫోన్ నంబరుకు సమాచారం అందించాలని సీఐ కోరారు.

రోబోటిక్ టెక్నాలజీతో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స


కేక్ కట్ చేస్తున్న డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి

కడప కోటిరెడ్డి సర్కిల్ : రాయలసీమలో మొట్టమొదటిసారిగా కడపలోని విద్యా సాగర్ హాస్పిటల్‌లో రోబోటిక్ టెక్నాలజీ ఉపయోగించి 100 మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం ఈ మేరకు ఆస్పత్రిలో కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం విద్యాసాగర్ ఆస్పత్రి అధినేత డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ రోబోటిక్ టెక్నాలజీని 2024లో రాయలసీమ లో మొదటిగా కడప నగరానికి తీసుకొచ్చినట్లు వివరించారు. ఊబకాయం ఉన్నవారు, ఎక్కువ మోకీలు అరుగుదల ఉన్నవారు, తక్కువ వయసులో మోకీలు మార్పిడి అవసరమైన వారు, మోకీలు దగ్గర మెటల్స్ ఉన్నవారు ఈ టెక్నాలజీ ద్వారా మెరుగైన ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు.

అబ్బో.. ఆ యువ నాయకుడితో ఎట్టా ఏగేది?

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడి శైలిపై మదనపడుతున్న నేతలు



సాక్షి నెట్‌వర్క్: సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు వ్యవహార శైలిపై ఆ పార్టీ నేతలే లోలోన మదనపడుతున్నారు. గత ఐదేళ్లు అధికార పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్న ఆదిమూలం ఇటీవల ప్రతిపక్ష టీడీపీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అయితే ఆయన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అధినాయకుడు ప్రకటించిన సమయంలో నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఆయన నాయకత్వంపై పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. ఇప్పటికే వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యే తనయుడు సుమన్‌కుమార్ వ్యవహార శైలిపై అనేక అవమానాలు, భంగపాటుకు గురయ్యారు. ఆయనకు ముడుపులు ముట్టజెప్పితే గానీ పనులు జరగవని ముద్ర వేసుకున్నాడు. కనీసం ఏదైనా పని మీద గానీ, ఉద్యోగుల పోస్టింగుల విషయంలో తండ్రిని కలవాలంటే ముందుగా యువ నాయకుడికి ముడుపులు ముట్టజెప్పాల్సిందే. లేని పక్షంలో ఎమ్మెల్యేను కలవలేరు. పైగా కలిసిన సమయంలో యువ నాయకుడి కంటపడితే ఆ పని మీద వచ్చిన నేతకు గానీ, అధికారికి గానీ పిడిగుద్దులు తప్పవు. ఇంతటి ఘనకార్యాలు, అనుభవాలు అధికార పార్టీ నేతల నుంచి ఆ నోటా ఈ నోటా విన్నా ప్రతిపక్ష టీడీపీ నేతలు ఇప్పుడు భంగపడుతున్నారు.

ముడుపులు ముట్టజెప్పేవారికే ఎమ్మెల్యే ఇంటి అనుగ్రహం

ఎమ్మెల్యేగా గెలుపొందితే ఆ ఐదేళ్లు నియోజకవర్గ ప్రజలు, పార్టీ నేతలు, అధికారులు తమతమ సమస్యలపై ఎమ్మెల్యే ఇంటికి వెళ్లడం పరిపాటే. అయితే ఈ విషయంలో సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యే, ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం తీరు అందుకు విభిన్నం. కేవలం ముడుపులు ముట్టజెప్పేవారికి మాత్రమే ఎమ్మెల్యే ఇంటి గడప తొక్కేందుకు అర్హులు. సమస్యలపై వెళ్లే సామాన్య జనం ఎమ్మెల్యే ఇంటి దరిదాపుల్లో కనిపిస్తే ఎమ్మెల్యే తనయుడైన యువ నాయకుడికి చిరాకు. వారిని దురుసుగా మాట్లాడడం, అవసరమైతే చేయి చేసుకోవడానికి వెనుకాడడు. నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన పలువురు నాయకులు, సామాన్య ప్రజలు యువ నాయకుడి నుంచి ఇలాంటి చేదు అనుభవాలను అనేక సందర్భాల్లో చవిచూసినవారే. బహుశా రాష్ట్రంలోనే నియోజకవర్గ ప్రజలను ఇంటికి రానివ్వని ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే ఆ ఘనత ఆదిమూలంకే దక్కుతుంది.

క్లుప్తంగా

ప్రతి బూత్‌లో మెజారిటీ రావాలి



సమావేశంలో మాట్లాడుతున్న దువ్వూరు

దొరవారిసత్రం: మండల పరిధిలోని ప్రతి పోలింగ్ బూతులో మెజారిటీ రావాలని నాయకులు, కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచందారెడ్డి తెలియజేశారు. దొరవారిసత్రంలో ఆదివారం ఎన్నికలపై నాయకులతో దిశనిర్దేశాలపై సమావేశం నిర్వహించారు. దువ్వూరు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ప్రతి ఓటరు వేసే విధంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పనిచేయ్యాలన్నారు. ఈ ఎన్నికలను ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్, నాయకులు గోపిరెడ్డి, మునస్వామినాయుడు, ప్రసాద్‌నాయుడు, ప్రసాద్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారం



సింగనాలత్తూరులో ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి విజయశ్రీ

దొరవారిసత్రం: మండలంలోని వడ్డికండ్రిగ, పూలతోటమిట్ట, చవటకండ్రిగ, సింగనాలత్తూరు, మేలనాలత్తూరు గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ ఆదివారం ప్రచారం చేశారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పరసారత్నం, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసుల నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన నీట్



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి మనీష్ దేవరాజ్ పాటిల్

తడ: మెడికల్ కళాశాలల్లో ప్రవేశం కోసం నిర్వహించిన నీట్ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని కొండూరు పంచాయతీ, పులివేంద్రలో ఉన్న పద్మావతి విద్యాలయలో నీట్ నిర్వహించారు. మొత్తం 240 మందికిగాను 228 మంది పరీక్షకు హాజరు కాగా12 మంది గైర్హాజరయ్యారు. వీరిలో బాలికలు 70 శాతం, బాలురు 30 శాతం మంది పరీక్ష రాశారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రైనీ ఐపీఎస్ అధికారి మనీష్ దేవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నారు.

ఓటును అమ్ముకోవద్దు



ఏకొల్లు ఎస్సీ కాలనీలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

దొరవారిసత్రం: సార్వత్రిక ఎన్నికల్లో మద్యం, డబ్బుకు ఓటును అమ్ముకోవద్దని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి ఏకొల్లు గ్రామంలో ఆయన ప్రచారం చేసి బావి గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ, టీడీపీ అబద్ధపు హామీలు ఇచ్చి ఓటర్లను మోసగించే పనిలో ఉన్నారన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌లో 51.36 శాతం పోలింగ్

సూళ్లూరుపేట : అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలను ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. నాలుగు ఫెసిలిటేషన్ కేంద్రాలను, ఒక్క పోస్టల్ ఓటింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. సూళ్లూరుపేట అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే వారిరి 1,795 ఓట్లు ఉన్నాయి. ఇందులో 922 మంది తమ ఓటు హక్కును వినియోగించుకుని 51.36 శాతం ఓటింగ్ పర్సంటేజీని పూర్తి చేశారు. పోస్టల్ బ్యాలెట్ వినయోగించుకున్న వారు ఆదివారం ఉదయం 216 ఓట్లు పోలై 12.07 శాతం నమోదైంది. 10 గంటలకు 384 ఓట్లు పోలై 21.3 శాతం, 3 గంటలకు 564 ఓట్లుతో 31,47శాతం , 5 గంటలకు 795 ఓట్లుతో 44.27శాతం, సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 922 ఓట్లుతో 51.36 శాతం ఓట్లు పోలయ్యాయి. రాబోయే రెండు రోజులటు కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వుంటుందని ఎన్నికల అధికారి ఆర్ చంద్రముని తెలిపారు.



ఓటు వేసిన మహిళా ఉద్యోగులు

బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవయ్య, డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, పూడేరు గ్రామంలో సంజీవయ్యకు గజామాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు, చైర్ పర్సన్ దీపిక, కిలివేటి కుమార్తె దివిజకు స్వాగతం పలుకుతున్న స్థానికులు







సంక్షేమ సారథికి పట్టం కడదాం

- తెలుగుదేశం పార్టీ మోసపూరిత హామీలను నమ్మొద్దు
- టీడీపీ దుష్టకూటమికి ఓటుతో గుణపాఠం చెబుదాం
- వైఎస్సార్ సీపీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య

నాయుడుపేటటౌన్: జనం కోసం శ్రమించే సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పుదూరు, పూడేరు, అరవపేరిమిడి, గొట్టిప్రోలు, ద్వారకాపురం, భీమవరం, చిగురుపాడు, తిమ్మాజికండ్రిగ, మేనకూరు పంచాయతీలో గ్రామాల్లో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకూ సంజీవయ్య ఆ పార్టీ నాయకులతో కలసి ముమ్మరంగా ప్రచారం చేశారు. ముందుగా పుదూరు గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవయ్యతో పాటు చెంగాళమ్మ ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యాదర్శి ఒట్టుకు కిషోర్ యాదవ్, కామిరెడ్డి రాజారెడ్డి, రైతు విభాగ రాష్ట్ర కార్యా దర్శి కామిరెడ్డి మోహన్ రెడ్డి తదితర నాయకులతో కలసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ టీడీపీ గతంలో మాదిరిగా అమలు చేయలేని, అలవికాని హామీలతో ప్రజలను మోసం చేసేందుకు తోడేళ్ల గుంపు మాదిరిగా వస్తున్నారని వారి మాటలను నమ్మొద్దన్నారు. ఆ దుష్ట కూటమికి ఓటుతో గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. జగనన్నను సీఎం చేసుకునేందుకు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని సంజీవయ్య కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గోనుపల్లి గురుమూర్తి, ఓసురు అల్లెయ్య, ఆకుతోట సుబ్బారెడ్డి, సీహెచ్ వెంకటేశ్వర్లతో పాటు సర్పంచ్ మాల్లాపు సుమతి, ఉప సర్పంచ్ పిల్లాసి మణి, ఎంపీటీసీ సభ్యురాలు కంచి నరసమ్మ పాల్గొన్నారు. ఇంకా పూడేరు గ్రామనికి చెందిన ఎంపీపీ ధనలక్ష్మీ, నాయకులు బాలు, సర్పంచ్ పులి శాంతమ్మ గ్రామ పెద్దలు, యువత, అరవపేరిమిడి గ్రామంలో సర్పంచ్ శంకరయ్య, హరిబాబు ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.





పిండి పాళెంలో ప్రచారం చేస్తున్న నాయకులు, కారూరులో ఓటడుగుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మేనకూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీ కట్టా జ్యోతి రెడ్డి, కట్టా భవాని శంకర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి సారథ్యంలో ప్రచారం నిర్వహించారు. గొట్టిప్రోలు, ద్వారకపురం, భీమవరం, తిమ్మాజి కండ్రిగ, చిగురుపాడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో అక్కడి నాయకులతో కలసి ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ నెలవల మమత, వైఎస్సార్ సీపీ నాయకులు నల్లు కస్తూరయ్య, తన్నమాల రమణయ్య, వెంకటరమణయ్య, పడగాల శివ ప్రదీప్, ముత్యాల రెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల కడుపుకొట్టిన చంద్రబాబు

పెళ్లకూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ జీవనం సాగిస్తున్న వలంటీర్లపై పగపట్టి వాళ్ల కడుపుకొట్టిన చంద్రబాబుకు పుట్టగతులుండవని సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డితో కలిసి ఆదివారం పునబాక గ్రామానికి చెందిన అమాస సాయికుమార్‌ను పరామర్శించారు. సంజీవయ్య మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల జగనన్న సుపరిపాలనలో వలంటీర్లు రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు చేశారని గుర్తుచేశారు. కోర్టులో కేసులు వేసి వలంటీర్ల సేవలను అడ్డుకొని వాళ్ల బతుకు మీద కొట్టిన దుర్మార్గులకు భవిష్యత్తే ఉండదన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన వెంట స్థానిక జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, నాయకులు కృష్ణయ్య, కుమారస్వామి, మురళి, లింగమనాయుడు ఉన్నారు.

కూటమికి ఓటమి భయం

ఓజిలి: ఈ ఎన్నికల్లో చంద్రబాబు ఏర్పాటు చేసుకున్న కూటమికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఓటర్లను మభ్యపెట్టేందుకు అబద్ధపు హామీలను ఇస్తున్నారని వైఎస్సార్‌సీపీ కురుగొండ సహకారసంఘం అధ్యక్షురాలు ఉచ్చూరు శోభారాణి అన్నారు. మండలంలోని మానమాల గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సర్పంచ్ ఉచ్చూరు జీవనారెడ్డి, ఉప సర్పంచ్ హరనాథ్ రెడ్డి, నాయకులు సాయివెంకటేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం

సూళ్లూరుపేట రూరల్: పేదల ప్రజలకు సంక్షేమం అందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు వేనాటి రామచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని ఎన్‌వీ కండ్రిగ, పిండిపాలెం గ్రామాల్లో ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సుకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకున్నది వైఎస్ జగన్ మోహన్‌రెడ్డే అన్నారు. జగనన్నను మరోసారి సీఎం చేసుకోవాలని కోరారు. జెట్టి వేణు, చిలకా యుగంధర్, వెల్లూరు సుధీర్ పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రచారం

తడ: ఎన్నికల తరుణం సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటేయాలంటూ కరపత్రాలు పంచి పెట్టారు. ఇందులో ఎంపీపీ రఘురెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఆర్‌కే సుందర్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ తిరుమలైరెడ్డి, నాయకులు ఎస్ దేశింగ్, ఏజే మురుగన్‌రెడ్డి, మారిముత్తు, విజయ్ పాల్గొన్నారు.

జగనన్నకు ప్రజలు అండగా నిలవాలి

బడుగు, బలహీన వర్గాలతో పాటు అందరి సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలంటూ మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎమ్మెల్యే కుమార్తె కిలివేటి దివిజ, ప్రజలను అభ్యర్థించారు. వీరితోపాటు కామిరెడ్డి రాజారెడ్డి, కౌన్సిలర్లు తోడకాటి విజయ్(బంగారుబాబు), కాలగంధ సుమ, కావేరిపాకం అశోక్, పీ బాబు రెడ్డి, సురేష్ రెడ్డి, సునీల్, తంబిరెడ్డి మధుసూధన్ రెడ్డి, రవిస్వామి, శ్రీకాంత్, సుబ్బు, బాబు రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, కటకం జయరామయ్య, ఎల్లసిరి నీరజమ్మ, రత్నశ్రీ, హరిత, సాధు మోహన్, టీ సుబ్రహ్మణ్యం రెడ్డి, గంధవళ్లి సిద్దయ్య, బాలకృష్ణా రెడ్డి, పాపాడి చంద్రా రెడ్డి,పేర్నాటి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుగులేని మెజారిటీతో గెలిపించండి

దొరవారిసత్రం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను తిరుగులేని మెజారిటీతో గెలిపించాలని చెంగాళ్లమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ఓటర్లను కోరారు. లింగంపాడు, తల్లంపాడు, మొదుగులపాళెం, బురదమడుగు, వేటగిరిపాళెం, టపాయిండ్లు గ్రామాల్లో ఆదివారం మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. జెడ్పీటీసీ రమేష్, నాయకులు తిరుపాల్, సురేష్, రమణారెడ్డి, మునస్వామినాయుడు, రాహుల్‌రెడ్డి, గోవర్ధన్, లీలామోహన్, బాబు, శివారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.











ప్రచారంలో మాట్లాడుతున్న సంజీవయ్య, పుదూరు గ్రామంలో సంజీవయ్యకు స్వాగతం, మానమాలలో ప్రచారం చేస్తున్న శోభారాణి, హరనాథ్‌రెడ్డి, తల్లంపాడులో ప్రచారం చేస్తున్న దువ్వూరు, అరవపేరిమిడిలో పార్టీ జెండాలతో ర్యాలీ చేస్తున్న నాయకులు

కూటమితో బీజేపీకి తీరని నష్టం

- తెలుగుదేశం–బీజేపీ మధ్య పొసగని మైత్రి
- తిరుపతి ఎంపీ అభ్యర్థిని పట్టించుకోని వైనం

సూళ్లూరుపేట : తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమితో బీజేపీకి మాత్రమే తీరని నష్టం జరిగే ప్రమాదం వుంది. ఎన్నికల ప్రచారంలో టీడీపీ, బీజేపీ మధ్య మైత్రిబంధం కొనసాగడం లేదన్న విషయం బహిరంగ రహస్యమే. ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీ తరపున పాల్గొనే నాయకులు ఎవరూ తిరుపతి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్‌కి ఓటు వేయమని ప్రచారం చేయడం లేదు. ప్రచారానికి అభ్యర్థి వచ్చినపుడు లేదంటే ఆ పార్టీకి చెందిన నాయకులెవరైనా పాల్గొన్నపుడు మాత్రమే బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు. కూటమి అని చెప్పుకుంటున్నారే గానీ అందులో ఒకరికొకరితో సంబంధాలు లేవు. దీంతో ఎవరికి వారు ప్రచారాలు చేసుకుంటున్నారు. ఎన్నికల ప్రచారం వాహనాల్లో మైకులు పెట్టి ఊదరకొడుతున్నారు కదా! అందులోనూ ఈ రెండు పార్టీలు ఎవరి ఓటు వారికి చెప్పుకుంటున్నారే గానీ మిత్రపక్షాల ధర్మాన్ని పాటించడం లేదు. దీన్నిబట్టి చూస్తే ఇవి మిత్రపక్షాలా! శత్రుపక్షాలా! అని రాజకీయ విశ్లేషకులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇటీవల సినీ నటులు బాలకృష్ణ వచ్చినపుడు కూడా ఎక్కడా బీజేపీకి ఓటు వేయమని చెప్పనేలేదు. చివరకు బీజేపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ బాలకృష్ణకు చెవిలో చెప్పినా పట్టించుకోలేదు. ప్రసంగాన్ని ముగించేముందు రెండోసారి చెవిలో చెప్పడంతో ఆఖరిలో బీజేపీ అభ్యర్థి ఎంపీకి ఓటు వేయాలని నామమాత్రంగా చెప్పి వెళ్లిపోయారు. ఇలాంటి సంఘటనల నేపథ్యంలో పొత్తు ధర్మం ఎక్కడుందని బీజేపీ నాయకులే ప్రశ్నిస్తున్నారు. పేరుకే పొత్తు ఎవరికి వారు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకున్నట్లుగా ఉంది కూటమి పరిస్థితి. ఇదిలా వుంటే ఇటు టీడీపీకి అటు బీజేపీకి ఓటు వేయమని చెప్పే జనసేన నాయకులే లేరు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో జనసేనకు క్యాడర్ లేకపోవడంతో ఆ పార్టీ కూటమిలో ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటేనన్న భావనలో టీడీపీ నాయకులున్నారు. జనసేన నుంచి ఉయ్యాల ప్రవీణ్ తప్ప ఎవరూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం లేదు. పార్టీకి గ్రామస్థాయిలో యువకులు ఉన్నారే గానీ క్యాడర్ లేకపోవడంతో ఆ పార్టీ ప్రమేయం ఎన్నికల ప్రచారంలో ఎక్కడా కనిపించడం లేదు. దీంతో కూటమిలో డొల్లతనం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

జగనన్నకు ఓటేద్దాం.. సంక్షేమం తెచ్చుకుందాం



ప్రచారం చేస్తున్న కిలివేటి దివిజ

సూళ్లూరుపేట: ప్రజల బాగు కోసం కృషి చేస్తున్న జగనన్నకు మళ్లీ సీఎం చేసుకుని, సంక్షేమ పాలన తెచ్చుకుందామని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుమార్తె కిలివేటి దివిజ పిలుపునిచ్చారు. ఆమె ఆదివారం మన్నారుపోలూరులో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందజేసి మరీ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూసల కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల ప్రసాద్, కౌన్సిలర్లు ఉమ్మటి రమ్య, తుపాకుల సుశీల, పేర్నాటి లక్ష్మీదేవి, గునపాటి మునస్వామి, బందిల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా

చిట్టమూరు(చిల్లకూరు) : చిట్టమూరు మండలంలోని కొత్తగుంట వద్ద ఆదివారం అతివేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి బోల్తాపడింది. ఎవరికీ గాయాలు కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. తిరుపతికి చెందిన కొంతమంది యువకులు ఆదివారం వాకాడు మండలం తూపిలిపాళెం వద్ద ఉన్న బీచ్‌కు కారులో వచ్చారు. సముద్రంలో ఈత కొడుతూ సరదాగా గడిపారు. తిరిగి తిరుపతి బయలుదేరారు. వేగంగా వెళుతూ చిట్టమూరు మండలం కొత్తగుంట వద్ద కారు అదుపుతప్పి బోల్తాపడింది. ముగ్గురు యువకులకు ఎలాంటి గాయాలు కాలేదు. దీనిపై తమకు ఫిర్యాదు అందలేదని చిట్టమూరు పోలీసులు తెలిపారు.



బోల్తాపడిన కారు

ఈవీఎంలో ఓటు వినియోగంపై అవగాహన

సూళ్లూరుపేట రూరల్: ఈవీఎంలో మొదటి స్థానంలో ఉన్న ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సూళ్లూరుపేట మండలంలోని గోపాల్‌రెడ్డి పాళెం పంచాయతీలో ఈవీఎంలపై గ్రామీణులకు ఆదివారం అవగాహన కల్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, ఎంపీ అభ్యర్థి గురుమూర్తికి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని సూచించారు. ఈవీఎంలో ఫ్యాన్ గుర్తు ఎక్కడ ఉంటుందో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి వైఎస్సార్ సీపీ స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో జెట్టి వేణు, చిలకాయుగంధర్, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వైభవంగా ప్రదోష పూజలు

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లిలోని పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ప్రదోష పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల ఓం నమ శ్శివాయ నామ స్మరణలతో ఆలయం మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేశన్ గురుక్కల్, సతీష్ శర్మ, గణేష్ శర్మ, ఆలయంలోని నందీశ్వర స్వామికి, వాల్మీకేశ్వర స్వామికి ఏక కాలంలో పుజలు చేశారు. ఈ కార్యక్రమాలకు చెన్నైకి చెందిన సుందర్‌రామన్ కుమార్, వారి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. వారికి ఆలయ మర్యాదలతో దర్శన ఏర్పాట్లు చేసి, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీరెడ్డి, కార్యనిర్వాహణ అధికారి కె.రామచంద్రారెడ్డి, పాలక మండలి సభ్యులు ఆనందయ్య, ఆలయ సిబ్బంది శరవణ, పరంధామరెడ్డి పాల్గొన్నారు.



నందీశ్వరుడికి అభిషేకం చేస్తున్న అర్చకులు

పోలింగ్ కేంద్రం వద్ద వసతుల కొరత

సత్యవేడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ప్రభుత్వ ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు అవస్థలు పడ్డారు. ఏడు మండలాల పరిధిలో 1,366 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఉన్నారు. ఓటు వేసేందుకు 12 గంటల సమయంలో అధికంగా ఓటర్లు రావడంతో గంటల తరబడి పోలింగ్ కేంద్రంలో వేచి ఉండలేక అవస్థలు పడ్డారు. నీటి వసతి సక్రమంగా లేదంటూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్ప్‌డెస్క్ లేకపోవడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.

దివ్యాంగులకు ఫలసరుకులు

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని త్యాగరాజావీధిలో ఉన్న కల్యాణ వీరభద్రస్వామి ఆలయంలో ఆదివారం రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంధ్ర మహిళా మండలి సహకారంతో దివ్యాంగులకు నెలకు సరిపడా ఫల సరుకులు అందజేశారు. వాటిని విరజారెడ్డి అందజేశారు. ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి, శశిరేఖ, లక్ష్మి, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, శ్రీనివాసాచారి, పల్లం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి పట్టణంలోని బంగారమ్మకాలనీకి చెందిన ఒరుగు దయాసాగర్‌రెడ్డి, మధుమతి దంపతులు, డాక్టర్ సూరితేజరెడ్డి, మౌనికరెడ్డి పేరు మీద రూ.1.11లక్షలు విరాళం అందజేశారు. ఆలయ అధికారులు వీరికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

కండలేరులో 7.11 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 7.110 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 220 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 110 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

శ్రీకాళహస్తిలో ఉచితంగా పాదరక్షల పంపిణీ



పేదలకు పాదరక్షలు పంపిణీ చేస్తున్న దాతలు

శ్రీకాళహస్తి: పట్టణంలోని స్వర్ణముఖినది రామ సేతు వంతెన వద్ద ఆదివారం యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా పాదరక్షలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పరిసర ప్రాంతాల నుంచి పేదలు నిత్యం వస్తుంటారని, వారు పాదరక్షలు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో వేసవి కారణంగా 350 పాదరక్షలను పంపిణీ చేసినట్లు తెలిపారు.హేమకుమార్, ముఖేష్, మునస్వామి, సురేష్, చంద్ర, పురంధర్, ప్రదీప్ పాల్గొన్నారు.

మండల పరిధిలో గత పది రోజులుగా ఎండలు తీవ్రరూపం దాల్చాయి. స్థానికంగా గత కొన్ని రోజుల నుంచి 40 నుంచి 43 డిగ్రీల సెల్సియస్‌గా వరకు నమోదైంది. ఎండ తీవ్రతకు జాతీయ రహదారిపై ఎండమావులు దర్శనమిచ్చాయి. భానుడి ప్రతాపానికి జనం ఉక్కపోతతో తల్లడిల్లిపోతున్నారు. ఉదయం 10 గంటల నుంచే ఎండ తీవ్రత అమాంతంగా పెరిగిపోతోంది. సాయంత్రం 5 గంటలకు ఎండ తీవ్రతతోపాటు సెగలు తగ్గకపోవడంతో బయట ప్రజలు తిరగాలంటే భయపడుతున్నారు.

- దొరవారిసత్రం



నెలబల్లి సమీపంలోని మండుటెండలో వెళుతున్న వాహనదారుడు



దొరవారిసత్రం జాతీయ రహదారిపై ఎండమావులు